



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు 9


## హయత్ నగర్‌లో
# భారీ వర్షం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ కేంద్రంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. విజయవాడ హైవే పై రెండు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో హయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్ సిబ్బందితో కలిసి వర్షంలో ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఎక్కడ కూడా ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు.



## మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప
# పండుగ రాఖీ



### ఎమ్మెల్యే వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : సోదరుడు, సోదరి మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగే రాఖీ అని, అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. శనివారం సోదర, సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకురాలు, మిగతా 2లో

## శేరిలింగంపల్లిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా
# తీర్చిదిద్దుతా...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల సంక్షేమం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నాను అని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ, అడ్డగుట్ట, ఆదిత్య నగర్, రామ్ నరేష్ నగర్ కాలనీలలో రూ. 8 కోట్ల 26 లక్షల 48 వేల రూపాయలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో

### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని అన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బీసీలకు
# వ్యతిరేకం కాదు...

### రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బిజెపి బీసీలకు వ్యతిరేకం కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్యను పక్కదారి పట్టించడానికి కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు.బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 18 బీసీ కుల, విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితుల్లో మిగతా 2లో

# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ: మాజీ మేయర్ శాంతికోటేష్‌గౌడ్

## కోటేష్‌గౌడ్‌కు రాఖీలు కడుతున్న మహిళలు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అనుబంధాలకు, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీకని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్ గౌడ్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జవహర్‌నగర్‌లోని మాజీ మేయర్ స్వగృహంలో అక్కాచెల్లెలు, మహిళలు కొటేష్‌గౌడ్‌కు రాఖీలు కట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ...అక్కాతమ్ముడు, అన్నా చెల్లెళ్లు కలిసి జరుపుకొనే పండుగ రక్షాబంధన్ అని, సంస్కృత సంప్రదాలకు పండుగ అద్దం పడుతుందన్నారు. రాఖీలు కట్టిన అక్కాచెల్లెళ్లకు, నాయకురాళ్లకు బహుమతులు అందజేశారు. మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, నాయకురాలు అనంతలక్ష్మి, సుగుణ, మహిళలు పాల్గొన్నారు.

## ఒకరి క్షేమాన్ని మరొకరు కాంక్షిస్తూ జరుపుకునే సంబరం రక్షాబంధన్ : శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :ఒకరి క్షేమాన్ని మరొకరు కాంక్షిస్తూ ఏడాదికొకసారి జరుపుకునే సంబరమే రక్షాబంధన్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అక్కచెల్లమ్మ లు పెద్దసంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యేకి కోలాట నృత్యాలు, శంకు ధ్వనులతో స్వాగతం పలికి ప్రతి ఒక్కరు రాఖీ కట్టి ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన అక్కచెల్లమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములతో పాటు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరిమణుల అందమైన అనుబంధానికి ప్రతీకగా, ప్రేమతో పరస్పర రక్షణకు ప్రతిరూపం రాఖీ పండుగ మాత్రమే అని అన్నారు. రాఖీ పౌర్ణమి ద్వారా అక్కచెల్లమ్మలు మీ అందరి జీవితంలో వెలుగులుజిమ్మేలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం



మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉమెన్ కాంక్లేవ్ 2025 అవార్డు అందుకున్న డా.భార్గవి రెడ్డి




కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ డా.భార్గవి ఉమెన్స్ కేర్,ఫెర్టిలిటీ క్లినిక్ డా.భార్గవి రెడ్డి 2025 ఉమెన్ కాంక్లేవ్ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ మాజీ గవర్నర్,మాజీ ఐపీఎస్ అధికారిని కిరణ్ బేడీ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.వైద్య రంగంలో డా.భార్గవి రెడ్డి ఉత్తమ సేవలు అందించిన సందర్భంగా ఈ అవార్డు ఆమెను వరించింది.అనంతరం డా. భార్గవి రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెంచిందని,వైద్య సేవలో మరిన్ని సేవలు అందజేస్తానని అన్నారు.

## ఘనంగా 'సంతోషిమాత జన్మోత్సవం'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాత మల్కా జిగిరిలోని ఆంజనేయ స్వామి ఆలయ ఆవ రణలోని సంతోషిమాత మందిరంలో శనివా రం అమ్మవారి జన్మోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి నాడే సంతోషిమాత పుట్టిన రోజు కావడంతో ఉద యమే భక్తులు అధిక సంఖ్యలో ఆలయని వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## అన్నదమ్ములకు తన ఆడబిడ్డ కట్టే కంకణమే రక్షాబంధన్ : కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మలోని ప్రేమను, నాన్నలోని బాధ్యతను స్వీకరించే అన్నదమ్ములకు తన ఆడబిడ్డ కట్టే కంకణమే రక్షాబంధన్ అని కె.యం. ప్రతాప్ అన్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు, వివిధ పార్టీల మహిళా నాయకురాళ్లు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ కి కుత్బుల్లాపూర్ గ్రామంలో తన నివాసంలో రాఖీ కట్టి, మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళా మణులకు తను ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటానని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. వారి అభివృద్ధికి తోడ్పడతానన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఆడపడుచులకు రాఖీ పండుగ శు భాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, సీనియర్ జర్నలిస్ట్ శివ పార్వతి, మెహబూబీ, మాజీ వార్డ్ మెంబర్ సరస్వతి, ఇమాంబి, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## శత చండీ యాగంలో రాఖీ పౌర్ణమి పూజలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: గత మూడుర్రోజుగా తెలుగు సినీ పరిశ్రమలో ఘనంగా శత చండీ యాగం నిర్వహిస్తున్నారు. శనివారం ప్రత్యేక పూజలు వేద పండితుల సమక్షం లో నిర్వహించిన పూజ కార్యక్రమం లో చిత్రపురి అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, హైమాంజిలీ అనిల్ కుమార్ పాల్గొన్నారు. చిత్రపురి కాలనీలో చిత్రపురిలో నివసిస్తున్న అందరి శ్రేయస్సు దృష్ట్యా నూతనంగా నిర్మిస్తున్న సఫైర్ సూట్ ద్విగజయార్థం శత చండీ యాగం యాగ కర్తలు చిత్రపురి అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, సెక్రటరీ సత్యనారాయణ దోర, కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.

## కులమతాలకు అతీతంగా రక్షా బంధన్ : డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్: అన్నా చెల్లెళ్ళ అనుబంధం- అక్కా తమ్ముళ్ల ఆప్యాయ బంధం రక్షాబంధన్ అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. కుల మతాలకు అతీతం గా జరుపుకోవడం అన్ని కులాలు, మతాల వారు సోదర సోదరీమణులుగా ఆప్యాయ బంధానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అని అన్నారు, శనివారం రహమత్ నగర్ లో జరిగిన రాఖీ వేడుకల్లో డాక్టర్ రవి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ముస్లిం, హిందూ, క్రిస్టియన్ మహిళలు డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి రాఖీ కట్టారు .కార్యక్రమములో ప్రముఖ సంఘ సంస్కర్త మాచర్ల పీటర్ పాల్ , ఇమ్మాన్యుయల్ నాగరాజ్, పాషా,జలీల్,నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండుగ రాఖీ



***మొదటిపేజీ తరువాయి...*** మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో తమ సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించే మహిళమానులందరికీ, మా మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి బీసీలకు
# వ్యతిరేకం కాదు...

***మొదటిపేజీ తరువాయి...*** 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని కోరారు.బీసీ రిజర్వేషన్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఘర్షణ వైఖరితో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లు పెంచే మార్గాలు ఆలోచించాలన్నారు.బీజేపీ బీసీలకు వ్యతిరేకం కాదని, బీసీని ప్రధానమంత్రిని చేసిన పార్టీ బీజేపీ అన్నారు.బీసీ రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 246డి6టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం అధికారం కల్పించిందని, కావున అసెంబ్లీ చట్టం చేసి జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చునన్నారు.ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్లిన కేసు గెలిచే అవకాశం ఉందన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై అన్ని బీసీ కుల సంఘాలు ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్లు సాధించుకోవాలని కోరారు.ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లు అమలు కాకపోతే రాష్ట్రంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, దానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కారణభూతం అవుతుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులపై విమర్శలు చేయడం మానుకుని, చిత్తశుద్ధితో రిజర్వేషన్లు సాధించడానికి మార్గాలు వెతికి ముందుకెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు భూపేష్ సాగర్, సి.రాజేందర్, మోదీ రాందేవ్, ప్రవీణ్, నిఖిల్, సాయి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి : శంకర్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా వాతావరణ సమతుల్యత సాధ్యపడుతుందన్నారు. పెనుగాలులు, తుఫాన్‌ల నుంచి రక్షణ కల్పించడంలో మొక్కలు సహాయ పడతాయన్నారు.




యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ గారి ఆధ్వర్యం లో బాలాజీ నగర్ డివిజన్ శ్రీహరి నగర్ కాలనీ లో పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, కూకట్‌పల్లి జనరల్ సెక్రటరీ శ్రవణ్, అఫ్సర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు దాడిగ సందీప్ నివాసంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ నాయకుడు దాడిగ సందీప్ సీతాఫలమండిలోని తన నివాసంలో శనివారం రోజున అభిమానుల మధ్య కులమతాలకు అతీతంగా సందీప్‌కు ఆడపడుచులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీఐతో వినియోగదారుల పరిరక్షణ...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీ సీ ఐకీలక ప్రతినిధుల బృందం తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రెరా చైర్మన్ ఎన్. సత్యనారాయణ, ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రెరా చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపు చేయాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీ.సీ.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సంబరాజు చక్రపాణి, సీసీసీ (కన్స్యూమర్ కోఆర్డినేషన్ కమిటీ) దక్షిణ మండల ప్రధాన కార్యదర్శి మొగిలిచెర్ల సుదర్శన్, అలాగే ఇటీవలే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన జి. రజని రెడ్డి పాల్గొన్నారు. సభలో జిల్లా స్థాయిలో %=జు=ూ% అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ హక్కులు, బాధ్యతలపై స్పష్టత కలిగి ఉండేలా చేయడమే కాకుండా, ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది కీలకం అని వారు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో చైర్మన్ ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ, రెరా చట్టం అమలులో ప్రజల అవగాహన ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. కొత్తగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షురాలు రజని రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యతా ధోరణిని ప్రోత్సహించడంలో సీసీఐ తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు.

# రక్షా బంధన్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ రాఖీ పౌర్ణమి సందర్భంగా వారి హైదరాబాద్ లోని వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులు పారిశుద్ధ కార్మికులై మరియు శ్రేయోభిలాషులతో రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రక్ష బంధన్ పండుగ సోదరి సోదరుల ప్రేమ, ఆత్మీయతకు , అనురాగానికి ప్రతీక అని, ఒక సోదరి తన సోదరునికి రాఖీ కట్టి తన సంతోషాన్ని పంచుకోగా సోదరుడు ఎల్లవేళలా తన సోదరికి అండగా ఉంటానని సంకల్పం తీసుకుంటాడని పేర్కొన్నారు. ఈ రక్షా బంధన్ సందర్భంగా దత్తాత్రేయ గారి మనవరాళ్లు జశోదర, వేదాంషి మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు, శ్రేయోభిలాషులు నాకు రాఖీ కట్టడం ఎంతో ఆనందాన్ని కలిగింగించిందని, ఈ కార్మికులు మన వీధుల్ని, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని, అటువంటి వారిని మన కుటుంబ సభ్యులుగా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.

తాను గతం లో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమానికై అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని, వారి ఉద్యోగ భద్రత, పెన్షన్లు, గ్రాట్యుటీ, పీ ఎఫ్, ఈ.ఎస్.ఐ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాల పరిధిని విస్తృతం చేసి పారదర్శకతతో ముందుకు తీసుకెళ్లడం జరిగిందని గుర్తుచేశారు.

ఈ రక్షా బంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మన కుటుంబ బంధాలను మరింత మెరుగు పరిచే పవిత్రమైన సంప్రదాయమని,

ఈ పండుగను మనం ఆనందంగా జరుపుకోవడంతో పాటు, మన చుట్టూ ఉన్నవారితో ప్రేమ, సహాయం, రక్షణ కోసం అందరం పడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సోదరీమణులు కూడా పాల్గొనడం తనకు మరింత సంతోషాన్ని కలిగించిందని శ్రీ బండారు దత్తాత్రేయ గారు పేర్కొన్నారు. కైలాస్ నాగేష్ మాజీ గవర్నర్ గారి వ్యక్తిగత కార్యదర్శి

## కీసరి వారి నివాసంలో ఘనంగా రక్షాబంధన్ వేడుక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ శాతవాహననగర్ కాలనీలోని కీసరి వారి నివాసంలో శనివారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. వారి కుటుంబ సభ్యుల పిల్లలు కీసరి విజ్ఞాన్‌గౌడ్ , మీనా, సాయిదీక్షిత్, మణిదీప్, గౌతమ్,రితిక లు ఒక చోట చేరి సోదరులకు రాఖీలు కట్టి ఆత్మీయ, అనుబంధాలను పంచుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటు వేడుక జరపుకున్నారు.

## కౌలె జగన్నాథం నివాసంలో వేడుకగా రాఖీ పండుగ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం నివాసంలో రాఖీ పండుగ వేడుకగా జరిగింది. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ కాలనీలోని జగన్నాదం నివాసానికి వారి సోదరీ మణులు కె. రాధ, కె.భావన లు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అందరు ఒక్క చోట చేరి ఆత్మీయత, అనుబంధాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కె. మానస, కె. గౌరీశ్వరి,కె. అరుణ, కె. వెంకటలక్ష్మి, కె. రఘునాధం, కె. లోకనాధం, కె. రవి, కె. తేజ, కె. అభిషేక్ పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : RAJENDRANAGAR.
O.S. N0. 414 of 2025

Between
Bapuri anjaiah & Others. ... Plaintiffs.
AND
The Tahsildar & Another. ... Defendants.

NOTICE

To,.
All Concerned ...Defendant.

Please take notice that above named Plaintiffs have filed the suit for Declaration of legal heir in O.S. No. 414/2025 & you are arrayed as Defendant in the said Suit. The matter is posted on 29-08-2025 for your appearance & Written Statement.
You are therefore required to cause your appearance on 29-08-2025 at 10:30 A.M. before Hon'ble Principal junior Civil Judge, Rangareddy District, at Rajenderanagar either in person or through a pleader duly instructed in this re-gard otherwise the matter will be decided on its own merits. Hence this notice by order of Hon'ble Court.

M/S. MOHD QASIM
MEER AKBAR ALI HASHMI
& M.A. ASHWAQ
Advocates & ASSOCATES
# 13-6-27/1, Kulsumpura Park,
Karwan, Hyderabad-500006, T.S.
Cell: 8555871540

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: KUSHAIGUDA
O.S.No. 552 OF 2025

Between :
Yarava Sri Bhanu & others ...Plaintiffs
And
The Tahsildhar Cum MRO, Keesara & Others ..Defendants

Where as the above named plaintiffs are the legal heirs of deceased Yarava Obul Naidu, who was R/o Thurpupalem, Nekunampet, Kurnool District, Andhra Pradesh, 524201 has made the application for their declaration plaintiffs as wife and children of deceased Yarava Obul Naidu and also to declare the petitioners as the absolute owners of the property bearing plot No. 27 admeasuring 410 Square Yards equivalent to 342.812 Square meters in Survey No.397,398 situated at Rampally Village, Nagaram Municipality, Medchal Malkajgiri District bounded by : North : Plot No 36, South : 30' feet Wide Road, East : Plot No 28 , West : Sheshadri Nagar Colony. The case is posted on 18-08-2025, any person having any interest in said person and the property of the said deceased can appear before the Hon'ble Court in person or through his/their counsel

(BY ORDER OF THE COURT)
E Varun Kumar, Advocate,
H.No.6-1-65, Rampally Vil, Nagara Municipality, Medchal Malkajgiri Dist - 501 301
Cell: 9985487585

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: KUSHAIGUDA
O.S.No.624 OF 2025

Between :
Bhanuri Krishna Goud & others ..Plaintiffs
And
The Tahsildhar Cum MRO, Keesara & another ..Defendants

Where as the above named plaintiffs are the legal heirs of deceased Sri Bhanuri Pochaiah Goud, H. No. 5-1-19, Old Meerpet, Mallapur, Hyderabad. has made the application for the declaration of plaintiffs as children of deceased Sri Bhanuri Pochaiah Goud and also to declare the petitioners as legal heirs. The case is posted on 11-09-2025, any person having any interest in said person and the property of the said deceased can appear before the Hon'ble Court in person or through his/their counsel.

(BY ORDER OF THE COURT)
E Varun Kumar, Advocate,
H.No.6-1-65, Rampally Vil,
Nagara Municipality, Medchal
Malkajgiri Dist - 501 301
Cell: 9985487585

## కేటీఆర్, హరీష్ రావు,ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిలకు రాఖీ కట్టిన కార్పొరేటర్ సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాఖీ పండుగ ను పురస్కరించుకుని శనివారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పలువురుకి రాఖీలు కట్టారు. బీఆ ర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులతో పాటు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి





రాజశేఖర్ రెడ్డిని వారి కార్యాలయాలలో కార్పొరేటర్ సునీత కలిసి స్వీట్ తినిపించారు. వారి మంజేతికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా గాయత్రీ యజ్ఞం



జవహర్ నగర్, మేజర్న్యూస్: రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బాలాజీనగర్ మార్కెట్రోడ్లోని శ్రీశివ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు, గాయత్రి యజ్ఞం నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలు పుకు న్నారు. కార్య క్రమంలో ఆలయ పూజారి నాగభూ షణం శర్మ, సంఘం ప్రతి నిధులు పాము బుచ్చయ్య, రేగొండ ముకుందం, సుంచు సిదిరాములు, మార్కండేయ, వీరబత్తిని నర్సింహులు, కంద గట్ల శ్రీనివాస్, నరేందర్, కౌకుట్ల సత్యనారయణ, వంగ బాలాజీ, శ్రీనివాస్, బిజ్జ సత్యనారయణ, భాస్కర్, రమేష్, కృష్ణ, ఉదయ్, కులస్థులు తదితరులు పాల్గొన్నారు.



# సోదర సోదరీమణుల అనురాగ బంధానికి ప్రతీకగా రాఖీ పండుగ



చందానగర్ మేజర్ న్యూస్ : శ్రావణ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఈరోజు రాఖీ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా జరిపారు. అన్నా చెల్లెల అనురాగ బంధానికి ప్రతీకగా సోదరీమణులు అన్నదమ్ములకు రాఖీ కట్టి మిఠాయిలు పంచుకుని సంతోషాన్ని పంచుకున్నారు. "నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష%ొ% మనిద్దరం దేశానికీ ధర్మానికీ రక్ష" అనే భావనతో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.పటాన్చెరులో స్థానికులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని రాఖీ పండుగ విశిష్టతను పంచుకున్నారు. ఈ సందర్భంగా చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ (హైదరాబాద్ యువ పెన్సిల్ చిత్రకారులు) మాట్లాడుతూ, రాఖీ పండుగ వైదిక కాలం నుంచీ కొనసాగుతున్న సాంప్రదాయమైన పండుగ అని, ఇది పరస్పర ప్రేమ, విశ్వాసాలకు ప్రతీక అని చెప్పారు. రక్షాబంధనం అనేది కేవలం సోదర సోదరీమణుల అనుబంధమే కాకుండా జీవన విలువల రక్షణకు సంకల్పం తీసుకునే పర్వదినమని వివరించారు. నగసాని జగ్దీశ్ ముదిరాజ్కి అక్కలు, చెల్లెలు సుజాత, సరిత, బాగ్యశ్రీ, సునీత, రేఖలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్లకు సంధ్య, సౌందర్య రాఖీ కట్టి మిఠాయిలు పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కుటుంబాలు ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకున్నారు.



## బోనాల జాతరకు నర్సారెడ్డి భూపతిరెడ్డికి ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని శనివారం శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి, పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి, పోచమ్మ దేవతల బోనాలు, జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు.

రహ్మత్నగర్..తమ బంధాన్ని గుర్తు చేస్తు అన్నాతమ్ముళ్ళకు రాఖి కదుతున్న అక్కాచెల్లెళ్ళు. డివిజన్ పరిధిలోని ఆరోగ్యనగర్లో మార్నేని కుటుంబంలో జరిగిన ఈ వేడుకల్లో అక్కలు అహల్య, అమూల్య, సోదరులు అనిల్, అక్షయ్, అఖిల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





రహ్మత్నగర్.. రాఖీ పౌర్ణమి సందర్భంగా జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నగర మాజీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ చిత్ర పఠానికి ఆ పార్టీ రహ్మత్నగర్ డివిజన్ మహిళా నేతలు శనివారం రాఖీ కట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మా మధ్యలేకున్నా మీరు మాకు కల్పించిన ధైరాన్ని అసరాగా చేసుకొని ముందుకు సాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు కంటతడి పెట్టారు.

## అన్నా చెల్లెళ్ల అనురాగం – అక్కాతమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీక రాఖీ పండుగ

### బిఎన్రెడ్డినగర్ టి.డి.పి అధ్యక్షులు గద్దె విజయ్నేత



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఎన్నాళ్లయినా, ఎన్నేళ్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధం అని, అంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాకీ పండుగ అని బిఎన్రెడ్డినగర్ డివిజన్ టి.డి.పి అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్నేత అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకొని గద్దె విజయ్నేత సోదరి విజయ్ కి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విజయ్నేత మాట్లాడుతూ అక్క చెల్లెల్లు అందరూ సుఖ శాంతులతో ఉండాలని భగవంతున్ని ప్రార్ధిస్నుట్లు తెలిపారు. సోదరీ మణుల బంధమే కాదు, రక్షణ బాధ్యతల ప్రతీక అని, ఈ పవిత్ర బంధం సమాజాన్ని ఏకం చేస్తు సేవా భావంతో దేశ నిర్మాణం వైపు నడిపిస్తుందన్నారు.

## వరుణ్ డెవలపర్స్ అఫీషియల్ ఏవీని ఆవిష్కరించిన డిసిపి మనోహర్

### డిసిపి ని శాలువాతో సత్కరించిన డా.కె. రమేష్ నాయుడు





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవరుణ్ డెవలపర్స్ అఫీషియల్ ఎ.వి లాంచ్ కార్యక్రమం రాచకొండ కమీషనరేట్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.మనోహర్ చేతుల మీదుగా వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మనోహర్ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా గుర్తింప బడి కస్టమర్ల నమ్మకాన్ని చూరగొంటు విలువలతో కూడిన వ్యాపార దృక్పదంతో దిగ్విజయంగా కొనసాగుతున్న వరుణ్ డెవలపర్స్ సంస్థకు, సంస్థ అధినేత డా. కె. రమేష్నాయుడు అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా డిసిపి ని డా. రమేష్ నాయుడు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ హెడ్ సిహెచ్. ఎస్. శ్రీనివాస్, మార్కెంటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, సునీత, మార్కెటింగ్ అసోసియేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అందమైన అనుబంధం – అంతులేని అనురాగం అన్నాచెల్లెళ్ల బంధం

### బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్గౌడ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలి పురం డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లగ్గోని శ్రీధర్ గౌడ్ నివాసంలో రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. వారి సోదరి శ్రీ లత లగ్గోని దంపతులకు రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభుయలు అనుబంధం, ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా లగ్గోని శ్రీధర్గౌడ్ మాట్లాడుతూ అందమైన అనుబంధం, అంతులేని అనురాగం అన్నాచెల్లెళ్ల బంధం అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు స్త్రీలను గౌరవిస్తు వారిలో సోదరభావాన్ని చూడాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం కోసం ముందుకు సాగాలని లగ్గోని ఆకాంక్షించారు.



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ, మేజర్న్యూస్ఃరాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శనివారం జియాగూడ ఇమాంపురాలో నవ భారత సంఘం అధయక్షులు మధిర సత్యనారాయణకు పలువురు చిన్నారులకు ఆయన చేతికి రాఖీ కట్టారు. అనంతరం ఆయన చిన్నారులకు మిఠాయిలు,బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నా,చెల్లేల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన చెప్పారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సోదర సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటి చెప్పే రక్షాబంధన్ సందర్భంగా అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి వచ్చిన ప్రతి మహిళకు చీర కానుకగా సమర్పించారు.. అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి రాఖీ కట్టిన గోపన్ పల్లి భూముల బాధితులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :1991లో విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను ఆక్రమించేందుకు జెసిబి లతో ప్రయత్నిస్తున్న సొసైటీ బారి నుంచి తమ స్థలాలకు రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్ల సంఘం మహిళా విభాగం సభ్యులు రాఖీ కట్టారు. తమ పాలిట పెద్దన్నగా ముఖ్యమంత్రి వ్యవహరించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ జి సూర్యకళ మాట్లాడుతూ,
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు ,విశ్రాంత ఉద్యోగులకు స్థలాలు కేటాయించగా బీటీఎన్జీవో గచ్చిబౌలి మ్యాక్ హౌసింగ్ సొసైటీ వాటాగా 189.11 ఎకరాలు కేటాయించారని గుర్తు చేశారు. కాగా 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లను నిర్మించుకోలేదనే నెపంతో ఇళ్ల స్థలాలు లాక్కుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగా తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందని ఆశతో ఉన్నామని గుర్తు చేశారు. కాగా తమ స్థలాల్లోకి ఆక్రమణదారులు చొచ్చుకు వచ్చి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నా ,రెవెన్యూ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదని తెలిపారు. ప్రభుత్వం కఠినంగా




వ్యవహరించి కబ్జాదారులను వెనక్కి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఉదాసీనంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా విభాగం కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి, కన్వీనర్ కటకం జానకి ,కో చైర్ పర్సన్ అనురాధ, ప్రతినిధుల్లో మేరీ ముర్రాయి, సరోజ, బీఎన్ శంకరి, సుశీల దేవి , వై. దీనా తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గానికి మాజీ మంత్రిగా, శాసనసభ్యుడిగా ఎన్నో సేవలు అందించిన దానం నాగేందర్ అన్న జన్మదినం సందర్భంగా, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నారికల నరేష్ కుమార్ . ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ దానం నాగేందర్ రాజకీయ జీవితంలో సాధించిన విజయాలు, ప్రజాసేవలో చూపిన నిబద్ధత, ప్రజల పట్ల కట్టుబాటు స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఖైరతాబాద్ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయన దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం వనస్థలిపురానికి చెందిన వారు లండన్ లో నివాసము ఉంటూ తమ్ముడు సాయి కిరణ్ కు రాఖీ కడుతున్న సోదరి జ్యోతి...... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్.

# అర్బన్ లివింగ్‌పై నగరవాసులు ఆసక్తి చూపిస్తున్నారు

**- త్రిదస చైర్మన్ వంశీ**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో నివసిస్తున్న వారు తమ నివాసల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని అర్బన్ లివింగ్‌పై ఆసక్తి కనబరుస్తున్నారని త్రిదస రియాల్టీ వెంచర్స్ చైర్మన్ వంశీ తెలిపారు. నల్లగండ్ల సమీపంలోని లక్ష్మీ విహార్ కాలనీలో రూపుదిద్దుకుంటున్న త్రిదస రైజ్ నివాస ప్రాజెక్ట్ బ్రోచర్‌ను ఆయన శనివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా మంది సిటీ సెంటర్‌గా లేకపోయినా కూడా నగర శివారులో అయినా కూడా కనెక్టివిటీ, హాస్పిటల్స్, కాలేజీలు, మాల్స్‌కు దగ్గరగా నివాసాలు ఉండాలని కోరు%వీ%లంంటున్నారని వారి అభిరుచికి తగ్గట్లుగా నే ప్రస్తుతం తమ నిర్మాణ శైలి, అక్కడి వసతులు ఉంటాయని ఆయన తెలిపారు. 17 అంతస్తుల్లో ఉండే ఈ ప్రాజెక్ట్ 7 టవర్లు, 952 అపార్ట్‌మెంట్లతో నిర్మితమవుతున్నదని 2028 డిసెంబర్ వరకు వినియోగదారులకు వీటిని అందిస్తామని వెల్లడించారు. ప్రశాంతమైన వాతావరణంతో పాటు కాలుష్యరహితమైన ప్రాంతాలపట్ల నగరవాసులు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిదస ఎండి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకర్స్‌కు రాఖీ కట్టిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మెల్కోటి పార్క్ లో వాకర్స్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఖి అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీకగా పిలుస్తుందని అన్నారు. వీరి బంధం రాఖీ తో మరింతగా బలపడుతుందని చెప్పారు. పురాణాల్లో రాఖీ బంధన్ పై అనేక కథలు ఉన్నాయన్నారు. ఇవన్నీ రక్త సంబంధాల మధ్య ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలుస్తాయని గుర్తు చేశారు. అనంతరం డివిజన్లోని పలువురు పెద్దలకు ఆమె రాఖీ కట్టి తమ అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు , వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సదరన్ ట్రావెల్స్ కొత్త రీజనల్ హెడ్ఆఫీస్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : లకిడికపూల్ లో సదరన్ ట్రావెల్స్ కొత్త ప్రాంతీయ ప్రధాన కార్యాలయం ఆగస్టు 9, 2025న ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, గౌరవ అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్ బొగ్గరపు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శ్రీజన గుమ్మళ్ల సమక్షంలో ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలోని పర్యాటక కార్యకలాపాలను సమర్థవంతంగా సమన్వయం చేయడానికి ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్ అలపాటి తెలిపారు. 50 లక్షలకు పైగా కస్టమర్లకు 99 శాతం సంతృప్తి రేటుతో సేవలందించిన ఈ సంస్థ, ప్రపంచవ్యాప్తంగా 2000కిపైగా హాలిడే ప్యాకేజీలను అందిస్తోంది. 1970లో స్థాపించబడిన సదరన్ ట్రావెల్స్, 8 సార్లు జాతీయ పర్యాటక పురస్కారం సహా అనేక అవార్డులు గెలుచుకుంది. ప్రస్తుతం ఢిల్లీ, జైపూర్, వారణాసి, విజయవాడలో 225కిపైగా గదులతో హోటల్స్ నిర్వహిస్తున్న ఈ సంస్థ, అమరావతిలో లగ్జరీ హోటల్ నిర్మాణానికి కంట్రీ యాడ్ మ్యారిట్ తో భాగస్వామ్యం చేసుకుంది.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్లో యువజన కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి పార్టీ జెండా ని ఎగరవేసి యువజన కాంగ్రెస్ నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ సిటీ ప్రెసిడెంట్ హరిధర్, ప్రధాన కార్యదర్శి అనీష్ గంగపుత్ర, ఇతర నేతలతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు తన సందేశాన్ని యువజన నేతలకు అందించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పదవులలో ఉన్న నేతలంతా యువజన కాంగ్రెస్ నుంచి వచ్చిన వారే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని అభివర్ణించారు. పార్టీ అధినేత రాహుల్ గాంధీ యువజన కాంగ్రెస్ బలోపేతంపై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలో కి రావడానికి యువజన కాంగ్రెస్ పాత్ర ప్రధానమని కొనియాడారు. పార్టీ గెలుపుకు కష్టపడే యువజన కాంగ్రెస్ నేతలను తప్పకుండా అధినాయకత్వం గుర్తిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి పార్టీ పతాకాన్ని రెపరె పలా డించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేత లు, యువజన కాంగ్రెస్ నేతలు, విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమను ప్రతిబింబించే పండుగ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సోదరుడు, సోదరి మధ్య ఉన్న బంధం గురించి చెప్పేది రాఖీ పండుగ అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారురాఖీ పండుగ సందర్భంగా శనివారం బ్రహ్మకుమారిస్ చిక్కడపల్లి శాఖ ప్రతినిధి జయశ్రీ తదితరులు ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ సీనియర్ నాయకుడు ముఠా నరేష్ లకు రాఖీ కట్టారు. అదేవిధంగా లిముఠా నరేష్ జన్మదినలి సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యేతో పాటు, బ్రహ్మకుమారిస్ ప్రతినిధులుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి రి ప్రతినిధులు రశ్మిత, ప్రసాద్ రావు, బిఆర్ఎస్ నాయకుడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సర్జరీలలో భద్రత ముఖ్యం




- రోగుల సంరక్షణకే పెద్దపీట వేయాలి
- సేఫ్‌ప్లాస్ట్-2025 సదస్సులో సీనియర్ వైద్యుల సూచనలు
- టి-హబ్‌లో ఘనంగా ప్రారంభమైన రెండు రోజుల సదస్సు

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా, వైద్యశాస్త్రంలో సరికొత్త మార్పులు వస్తున్నా ఇప్పటికీ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, లేజర్ చికిత్సలు,ముఖానికి సంబంధించిన మార్పుల కోసం చేయించుకునే శస్త్రచికిత్సల విషయంలో చాలామంది వెనకడుగు వేస్తున్నారు. ప్రధాన కారణం చేయించు కుంటే ఏమైనా అవుతుందేమోనన్న భయం. రోగుల్లో ఈ భయం రావడానికి కూడా కారణాలు లేకపోలేవు. కొన్నిసార్లు ఈ తరహా చికిత్సల వల్ల కొంతమందికి ఇన్ఫెక్షన్లు రావడం,రకరకాల సమస్యలు తలెత్తడం లాంటివి ఉంటున్నాయి. కుప్పలు తెప్పలుగా నకిలీ వైద్యులు పుట్టుకు రావడం, ఉన్నవారిలో కొందరికి నైపుణ్యాలు లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని వక్తలు పేర్కొన్నారు.రోగులకు ఈస్థటిక్ చికిత్సలు, కాస్మొటిక్ శస్త్రచికిత్సలు,ప్లాస్టిక్ సర్జరీలు అత్యంత సురక్షితంగా చేయడం ఎలాగన్న విషయాన్ని తెలియజేయడమే ప్రధాన ఉద్దేశంగా నగరంలోని టి-హబ్ వేదికగా రెండురోజుల పాటు నిర్వహించే సేఫ్ ప్లాస్ట్-2025 సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన 120 మందికి పైగా ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులతో పాటు విదేశాల నుంచి ఆన్‌లైన్‌లో కూడా కొందరు పాల్గొన్న ఈ సదస్సులో దేశ విదేశాల నుంచి 25 మంది సీనియర్ ప్లాస్టిక్ సర్జన్లు వివిధ అంశాలపై మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో దుబాయ్‌కి చెందిన ప్రముఖ సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సంజయ్ పరాశర్ మాట్లాడుతూ, “ప్లాస్టిక్, ఈస్థటిక్ సర్జరీలు చాలా సంక్లిష్టమైనవి. కొన్ని సందర్భాల్లో మనం నూటికి నూరుశాతం కృషిచేసినా, ఫలితాలు మాత్రం అలా ఉండకపోవచ్చు. అలాగే ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులు చేసే చికిత్సలు వేరు. కాస్త అందంగా కనపడాలని, ఉన్న లోపాన్ని సరిచేయించుకోవాలని వచ్చేవాళ్లకు మనం పూర్తి సంతృప్తి ఇవ్వగలగాలి. అంతే తప్ప ఉన్నదాన్ని కూడా మరికొంత చెడగొడితే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. చికిత్స చేసిన తర్వాత ఏదో ఒక కారణంతో ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.అవి రాకుండా చూసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా లైపోసక్షన్, కాస్మొటిక్ శస్త్రచికిత్సలు, ముఖం మీద వివిధ భాగాలు అంటే ముక్కు,గడ్డం, బుగ్గలు ఇలాంటివి సరిచేయించు కునే చికిత్సలు,హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటివి చాలా సున్నితమైనవి. వీటి విషయంలో ఇప్పుడు చెప్పిన విషయాలన్నింటినీ జాగ్రత్తగా గమనించుకుని రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. పెర్సానిక్స్ కాస్మొటిక్స్, ప్లాస్టిక్ సర్జరీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురుకర్ణ వేముల మాట్లాడుతూ,అసలు ఈ చికిత్సలు చేయించుకోవడానికి ఎవరి వద్దకు వెళ్లాలనేది రోగులు ముందుగా నిర్ణయించుకోవా లి. అందుకోసం వాళ్ల ప్రొఫైల్, వెబ్‌సైట్లు, రాష్ట్ర స్థాయిలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లాంటి వాటి లో రిజిస్ట్రేషన్లు అన్నీ చూసుకోవాలి. వైద్యుల డిగ్రీల గురించి తెలుసుకోవాలి. ఎంబీబీఎస్, ఎండీ, ఎంసీహెచ్ లాంటివి అన్నీ మంచి డిగ్రీలు. అవికాకుండా ఎఫ్ఐఎస్ఎస్, ఇలాంటి ఏవేవో పేర్లతో ఉండే ఫెలోషిప్‌లు ఉన్నాయంటే మాత్రం కొంత అనుమానించాలి. తగిన శిక్షణ లేని వాళ్లు ఇలాంటి చికిత్సలు చేయడం వల్ల పలురకాల సమస్యలు వస్తున్నాయి. హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించు కున్నప్పుడు కొంతమందికి తలమీద ఇన్ఫెక్షన్లు వస్తున్నాయి. అలాగే బొటాక్స్, ఫిల్లర్లు, లేజర్ చికిత్సల వల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ లేకుండా ఉండాలంటే రోగులు ముందుగా తగిన వైద్యుడిని ఎంచు కోవడం ముఖ్యం, ఈస్థటిక్ సర్జరీల గురించి మన దేశంలో ఇంకా శిక్షణ మెరుగుపడాలి. శిక్షణ కార్యక్రమాలు పెంచాలి. బొటాక్స్, ఫిల్లర్స్, లేజర్స్, హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ లాంటి చికిత్సలను అత్యంత సురక్షితంగా చేయాలి. ప్లాస్టిక్ సర్జరీ చేసేటప్పుడు అనుక్షణం అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇది కేవలం అందాన్ని మెరుగుపరిచేది మాత్రమే కాదు.. అనేక సందర్భాలలో ప్రాణాలను సైతం రక్షిస్తుంది. ఇక్కడ దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి, అలాగే విదేశాల నుంచి వచ్చిన సీనియర్లు చెబుతున్న విషయాలేవీ వైద్య పుస్తకాల్లో ఉండవు. వీటిని కేవలం వారి అనుభవాల ద్వారానే తెలుసుకోవాలి. ఈ రంగంలో ఉన్న అత్యుత్తమ వైద్య నిపుణులు తమ అనుభవాలను పాఠాలుగా చెబుతున్నందున వీటినుంచి నేర్చుకుంటే ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులు తమ వృత్తి జీవితంలో రాణించగలరు” అని తెలిపారు.

# నాలుగేళ్ల తమ్ముడికి ప్రాణం పోసిన అక్క

## కిమ్స్ హాస్పిటల్‌లో రాఖీ కట్టి ధైర్యం చెప్పింది



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాఖీ కట్టి ధైర్యం చెప్పడం ఒకటి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ్ముడి ప్రాణం కాపాడడం మరొకటి. ఆ రెండవది చేయాలంటే అసాధారణ ధైర్యం కావాలి. మానవ సంబంధాలు క్రమంగా క్షీణిస్తున్న ఈ రోజుల్లో, ఒక అక్క తన తమ్ముడి కోసం ప్రాణాలకే సవాలు విసిరింది.మహబూబ్‌నగర్‌కు చెందిన ఐదేళ్ల బాలుడికి తీవ్రమైన అప్లాస్టిక్ అనీమియాఅంటే ఎముక మజ్జ లోపంగా నిర్ధారణ అయ్యింది. ఇంటర్ చదువుతున్న అక్క తమ్ముడికి ధైర్యం చెప్పి, తన శరీరంలోని మూలకణాలను దానం చేసి అతని ప్రాణాన్ని రక్షించింది. రాఖీ పండుగ రోజున సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో తమ్ముడి కి రాఖీ కట్టి, “నీ కోసం నేను ఉన్నాను తమ్ముడు” అని ప్రేమగా చెప్పింది. ఈ సందర్భంగా డా. నరేందర్ కుమార్ తోట మాట్లాడుతూ, ఇది అక్కా, తమ్ముళ్ల అనుబంధానికి నిజమైన నిదర్శనం అని, అపోహలను పక్కన పెట్టి ధైర్యంగా తమ్ముడి ప్రాణం కాపాడిందని అన్నారు.





రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరుల ప్రతీక రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్న పలువురు సోదరి సోదరీమణులు. మేజర్ న్యూస్/ హైదరాబాదు



యూసఫ్ గూడ వెంకటగిరి లో వెంకటగిరి వెల్ ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు ఏ.బాలయ్య యాదవ్ కుటుంబ సభ్యులు ప్రతి ఏటా వలే రక్ష బంధన్ కార్య క్రమం పాల్గొన్నారు. కార్యక్రమం లో సురేంద్ర యాదవ్ తో పాటు అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు పాల్గొని రాఖీలు కట్టారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి కి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న సోదరి. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపినాథ్ కుమార్తెలు మాగంటి అక్షర నాగ, మాగంటి దీశిరా, జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు పి. విష్ణు వర్ధన్ రెడ్డి కుమారుడు జయవర్ధన్ రెడ్డికి రాఖీ కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకుని జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్‌ఏ వి.నవీన్ యాదవ్ కు సోదరీమణులు రాఖీ కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# స్వీపర్స్‌కు రాఖీలు..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పార్క్ లో రక్షా బంధన్ పండుగ లో అక్కడి మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల కు రాఖీ లు కట్టిన బీజేపీ నేతలు. స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి బీజేపీ డివిజన్ ఆదిత్య గారు, నేతలు ఆకెళ్ళ , విహెచ్ పి నేత నాయిని రాజి రెడ్డి, మున్సిపాలిటీ కార్మికులు వజ్రమ్మ శంకరమ్మ , సూపర్వైజర్ రాజేశ్వరి, నరేష్, ఇతరులు. గీతా మూర్తి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా గతం లోనే పారిశుద్ధ్య కార్మికుల ను పిలిచి గొప్ప సత్కారం చేశారని గుర్తు చేశారు.

# సమీక్ష..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఇటీవల వాటర్ వర్క్స్ ఏర్పాటు చేసే నూతన పైప్ లైన్ ఏర్పాటు పనులకు ఇంజినీరింగ్ అధికారులు అడ్డు పడడంతో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఇరు శాఖాల అధికారులతో సమన్వయ సమీక్ష నిర్వహించి,గత వారం కమిషనర్ శ్రీ ఆర్.వి. సమీక్షించి పైప్ లైన్ ఏర్పాట్లకు అనుగుణంగా రోడ్డు తవ్వకాలకు అనుమతివ్వాలని కోరగా, వెంటనే కమిషనర్ స్పందించి రోడ్డు త్రవ్వకాల కొరకు అనుమతులను జారి చేసి,వెంటనే పనులు ప్రారంభించేందుకు ఆదేశాలిచ్చారు.కార్పొరేటర్ గారు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ ,వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్, లైన్ సూపర్వైజర్ శంకర్, బీజేపీ నేతలు,బస్తి వాసులతో కలిసి పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ కమిషనర్ తో పాటు ట్రాఫిక్ పోలీస్ వారితో మాట్లాడిన అనం తరం అన్ని శాఖల అనుమతులతో, అడ్డంకులు లేకుండా పనులు ప్రారం భించామని కావున.పనులను త్వరగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికా రులకు. సూచించారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, బస్తి వాసులు ధనరాజ్, దేవేందర్, రామచెందెర్, నాగేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు ఫెస్ట్ 7 ఏళ్ల తర్వాత పునరాగమనం - వ్యవస్థాపకత నుండి టెక్నాలజీ వైపు దృష్టి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఏడు సంవత్సరాల విరామం తర్వాత, దేశంలో అతిపెద్ద స్టార్టప్, ఇన్నోవేషన్ ఉత్సవం ఆగస్టు ఫెస్ట్ హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. తొలుత వ్యవస్థాపకతపై దృష్టి పెట్టిన ఈ ఉత్సవం, ఈసారి టెక్నాలజీ, ముఖ్యంగా కృత్రిమ మేధపై దృష్టి సారించింది.తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ, “ఆవిష్కర్తలు, కలలు కనేవారు ఆర్థిక వ్యవస్థకు పోస్టర్ బాయ్స్” అని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్లో రాష్ట్ర తలసరి ఆదాయం ని 2035 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్‌గా పెంచడమే లక్ష్యమని తెలిపారు.సంగీత దర్శకుడు మరియు వ్యాపారవేత్త రమణ గోగుల, కృత్రిమ మేధ భవిష్యత్‌లో కీలకమని, గూగుల్, మెటా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఈ ఏడాదిలోనే 350 బిలియన్ పెట్టుబడి పెడుతున్నాయని చెప్పారు.ఈ ఫెస్టివల్‌లో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించిన సోషల్ ఇంపాక్ట్ స్టేజ్లో గ్రామీణ ఆవిష్కర్తల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. రైతుల కోసం రాతి నేలలో రాళ్లు తొలగించే పరికరం, వేరుశనగ గుండ్లతో పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, తడి వ్యర్థాలతో కంపోస్టబుల్ పేపర్ తయారీ వంటి ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కనెక్ట్ అవ్వడం, నేర్చుకోవడం, అభివృద్ధి చెందడం కోసం బహుళ దశలు, వర్క్‌షాప్‌లు, స్టార్టప్ షోకేసలతో ఆగస్టు ఫెస్ట్ 2025 కొత్త శక్తితో భారత ఆవిష్కరణ ప్రయాణంలో తదుపరి అధ్యాయాన్ని రాసే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారి సభ్యులు,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ రక్షా బంధన్ వేడుకలను శనివారం వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులు,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, సీనియర్ మహిళ నాయకురాలు చంద్రిక ప్రసాద్,నియోజకవర్గంలో మహిళలు, ఎమ్మెల్యే గాంధీని కలిసి రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాఖీ పండుగ





అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అపూర్వమైన, అపారమైన ప్రేమకు రక్షా బంధన్ ప్రతీక. ఈ పండుగ మీ బంధాలను మరింత మధురంగా మార్చాలని, పరస్పర ఆప్యాయతను, సామరస్యాన్ని మరింత బలపరచాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

## బాబా కార్యాలయంలో రాఖి సంబురాలు



ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. రాఖి పౌర్ణమి పర్వదినమును పురస్కరించుకొని నగర మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ కార్యాలయంలో సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు కాంగ్రేస్ పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కు రాఖి కట్టారు. అనంతరం బాబా మాట్లాడుతూ సోదరసోదరీమణుల బంధాన్ని లోకానికి చాటి చెప్పే ఈ రాఖి పండుగ అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. అనంతరం మహిళా నేతలకు రాఖి పండుగ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు బండారి అశోక్, చిట్టి దేవేందర్, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీక

**-మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి**

అమీర్ పేట,మేజర్ న్యూస్:రాఖీ పండుగ సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీకని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు. శనివారం రాఖీ పూర్ణిమను పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూతురు నర్సింహకు రాఖీని కట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సోదర భావం ఉన్న ప్రతిఒక్కరూ అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముళ్ళే అన్నారు.ఒకే తల్లి కడుపున పుట్టకపోయినా వారి మధ్య అనురాగాలు, ఆప్యాయతలు సొంత సోదరసోదరీమణుల లాగా ఉంటాయన్నారు.అటువంటి భావన సమాజంలో ప్రశాతంతతో పాటు మహిళల్లో భద్రత భావనను పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు.ఆడబిడ్డలకు అన్నదమ్ములు అండగా నిలవాలని కోరారు.అన్నదమ్ముల అభ్యున్నతిని,సంక్షేమాన్ని ఆడబిడ్డలు కాంక్షించాలని తెలిపారు.



## ప్రేమానురాగాలకు ప్రతీక రాఖి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రేమానురాగాలకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం నాగోల్ లోని ఆయన నివాసంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తకు పలువురు మహిళలు రాఖీ కట్టారు.

## అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ పండుగ ప్రేమానురాగాలకు సూచికగా జరుపుకుంటారని, అన్న అంటే అమ్మలో సగం.. నాన్నలో సగం అని చెబుతూ చెల్లి తన అన్న ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరుకుంటూ రాఖీ కడుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణకి మహిళలు రాఖీలను కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచి ఈ రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరికి చెందిన సంఘ సేవకుడు, లయన్ శోభన్ బాబు ముదిరాజ్ నివాసంలో రక్షాబంధన్ వేడుక ఘనంగా జరిగింది. అక్కలు స్వరూప, రాజ్యలక్ష్మి, లావణ్య తదితరులు ఆయన కు రాఖీ కట్టారు. –మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

## రాఖీ పండుగను పురస్కరించుకొని...
## మార్కండేయ మహా ముని.. శివ లింగ ఊరేగింపు



చార్మినార్, మేజర్ న్యూస్:రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శ్రీ మార్కండేయ బాల భక్త సమాజం అద్వర్యంలో శనివారం నాడు దూద్ బౌలి, శిప్లి గంజ్ లో 93వ శ్రీ శ్రీ మార్కండేయ మహా ముని.. శివ లింగ ఊరేగింపు మహోత్సవం జరిగింది. 93 ఎడ్లగా ఈ ఊరేగింపు ప్రతి సంవత్సరం రాఖీ పండుగ నాడు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం గద్దె శంకర్, కాంగ్రెస్ నేత పులిపాటి ప్రభాకర్, దుర్గేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో ప్రజలు సంతోషంగా భక్తి భావనతో పాల్గొన్నారు.ఇలాంటి ఊరేగింపు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ, మార్కండేయ మహాముని వారసులైన పద్మశాలి కులస్తులకు ఈ రాఖి పండుగ అంటే ఎంతో గొప్ప పండుగ, పద్మదళల ప్రకారం ఈ రోజే దారం పుట్టింది అని నమ్మకం అందుకే ఆ దారాన్ని ఈ పర్వదినాన ప్రతి సహోదరి తమ సోదరుల చేతికి కట్టి రక్షాగ ఉండాలని కోరడం జరుగుతుంది. అందుకే ఈ రోజు పద్మశాలీలు ఈ రోజు దారం పూజ చేస్తారని వివరించారు. ఈ ఊరేగింపులో భాను చందర్ యాదవ్, భారత, మధు, శేఖర్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండగ సందడి




హయత్ నగర్, మేజర్ న్యూస్: సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయం, నివాసంలో నరసింహారెడ్డికి సోదరీమణులు రాఖీ కట్టారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మున్సిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# విఎన్ఆర్ కళాశాలలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు






నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్‌లోని విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ ఇంజినీరింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్స్ పురోగతిపై మూడు రోజులపాటు జరిగిన 6వ అంతర్జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఫ్రాన్స్‌లోని ఐఎంటి బిజినెస్ స్కూల్, అసోం కజిరంగా విశ్వవిద్యాలయం, మోహన్ బాబు విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జెయూకేటీ ఇన్‌ఛార్జ్ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ డా. ఎ. గోవర్ధన్, ఇస్రో ప్యారవ్ సెంటర్ డైరెక్టర్ జ్ఞానగాంధీ వాసుదేవన్, అలాగే వెబైల్ యాప్స్ ఇండియా సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ మకూపాటి, టైమ్స్ ఇంటర్నెట్ ప్రొడక్ట్ హెడ్ డా. నిశాంత్ స్తనాహ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు వివిధ రంగాల పరిశోధకులకు అనుసంధాన వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ, సైబర్ భద్రత, డేటా అనలిటిక్స్ రంగాల పురోగతి సమాజానికి మరింత భద్రత, సౌలభ్యాన్ని అందిస్తుందని అన్నారు. సదస్సులో 24 దేశాల నుంచి 1450 పరిశోధన పత్రాలు అందగా, వాటిలో 100 పత్రాలను ఎంపిక చేసి రెండు సంపుటాలుగా ప్రచురించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సదస్సు సందర్భంగా ఐఆర్‌డిబిటి నుండి డా. రవి వడమాని, యుఎస్‌ఎలోని ఎస్‌జె ఎస్‌యూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. సప్తరుషి సేన్ గుప్తా, ఎన్‌ఐటి తిరుచిరాపల్లి నుండి డా. యు. శ్రీనివాసులు కీలక ప్రసంగాలు చేశారు. ముగింపు సభలో ఉత్తమ పరిశోధన పత్రాలకు పురస్కారాలు అందజేశారు. కళాశాల డైరెక్టర్ డా. బి. చెన్నకేశవరావు మాట్లాడుతూ నిపుణుల పరిచయాలు, సంయుక్త కృషి వల్ల పరిశోధనలకు మరింత దిశా నిర్దేశం లభిస్తుందని అన్నారు.

# త్రివేణి టాలెంట్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : చింతల్‌లోని త్రివేణి టాలెంట్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న–చెల్లెలు, అక్క–తమ్ముల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు రక్షాబంధన్‌ను ప్రత్యేకంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు సమీపంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సి.ఐ. జి. మల్లేష్, అలాగే బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సి.ఐ. పి. శ్రీనివాస్ రావులకు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటారు. సమాజానికి రక్షణ కల్పించే పోలీసులకు రాఖీ కట్టడం ద్వారా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ వేడుకల్లో సి.ఆర్.ఓ. వెంకట రావు, సి.ఎస్.ఓ. సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీర్తన, వైస్ ప్రిన్సిపాల్ నళిని, క్యాంపస్ ఇంచార్జ్ క్రాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలను అభిమానులు,కార్యకర్తల మధ్య శనివారం కార్పొరేటర్ రాగం నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం హుడా ట్రేడ్ సెంటర్ లో ఉన్న రామాలయంలో,తారనగర్ లోని శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యకర్తలు,అభిమానులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, డివిజన్ ల కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు, నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆత్మీయంగా రాఖీ పండుగ...

**-సందడిగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ నివాసం -రాఖీలు కట్టిన ఆడబిడ్డలు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాఖీ పండుగ సందర్భంగా శనివారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ సందడిగా మారింది. సుదూర తీర ప్రాంతాల్లో ఉన్న ఆయన అక్క చెల్లెళ్ళు పాత మల్కాజి గిరిలోని తమ పుట్టింటికి చేరారు. ఆయన అక్కచెల్లెళ్ళు అందరూ కలిసి తమ సోదరు లకు రాఖీలు కట్టారు. అదే విధంగా వారి పిల్లలు కూడాఈ వేడుకలో పాల్గొని తథ సోదరులకు రాఖీలు కట్టారు. జగధీష్ గౌడ్ సోదరీమణులు పద్మమ్మ, సంతోషి, సరిత రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జగధీష్ గౌడ్ మాట్లాడుతూ, ఆత్మీయ అనుబంధాల వేడుక 'రాఖీ పండుగ' అన్నారు. ఎంతో దూరం నుంచి తన ఇంటికి వచ్చి రాఖీలు కట్టి, ఆశీర్వదించిన ఆడబిడ్డలకు ఆయన సతీమణి , మాజీ కార్పొరేటర్ మంజలా జగ ధీష్ గౌడ్ ప్రేమగా కానుకలు అందజేశారు.ఈ సందర్భంగా తన ఆడబిడ్డలతో పాటుగా మల్కాజిగిరి డివిజన్ లోని మహిళలు అంద రికీ జగధీష్ గౌడ్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడళ్ళు భవాని, భాను, బిందు,దివ్య, కుమార్తెలు వాసవి, కావ్య, లక్కీ, నిక్కి తదితరులు పాల్గొన్నారు.



రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం మౌలాలి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్, మహ్మద్ ఉస్మాన్ కు పలువురు మహిళలు రాఖీ కట్టి, శుభకంక్షాలు తెలిపారు–మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజకు హజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆనంద్ బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు వేర్వేరుగా హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ ల్లో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిరువురుని పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనం తరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వీకే మహేష్ ముదిరాజ్, డాక్టర్ నరసింహ గౌడ్, బక్క నాగ రాజు, దొమ్మాటి సంతోష్ కుమార్, ధనుంజ య వెంకటేష్ ముదిరాజ్, సంఘ సేవకుడు శోభన్ బాబు ముదిరాజ్, గౌతంనగర్ కార్పొ రేటర్ మేకల సునీత రాముయాదవ్, మల్కా జిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆ ర్ఎస్ నాయకులు మండలి చిన్న యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సనాది శంకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

